'ప్రశాంత'

# నీళ్ళు



'నేనీ కొంపలో ఇంక క్షణంకూడా లేను బాబూ....'రుసరుసలాడుతూ వ రాధ కాఫీ కప్పు మీద తన పోర్స్ చూపిస్తూ కిందపెట్టింది.

'ఇప్పుడు ఏం అయింది?'

'ఏం అయింది?' రాధ కళ్ళు మ వ్యంగ్యంగా తిప్పి రెట్టించింది.

'పరేగాని.రేపు మనం మోహన్ ఇ వెళ్ళాలి. కొత్త ఇల్లు కట్టాడుగా, గ ప్రవేశం చేసి ఏడుస్తున్నాడు. సా కాస్తపాయంగా ఉండటానికి పొద్దునే రమ్మన్నాడు.'

'ఊళ్లో అర్థమయిన వాళ్ళు కొంపలు కుంటారు. దాన్ని చూసి సంతోషిస్తే పరిపోతోంది.'రాధ నన్ను ఇల్లుకట్టమని ళ్ళుగా పోరుతున్నది. ఎప్పుడు ఇంటివా తగాదాపడినా ఆకోపం చివరికి నామీద, కట్టలేని నా అసమర్థతమీద పడటం సహ అయిపోయింది. దానికి నేనూ అలవాట పోయా. కొంతకాలం కలిపి కాపరం చె డంలో అన్నిటికీ అలవాటు పడిపో కాపరంలో అదే గమ్మత్తు

ఇవాళ రాధ ధోరణిచూస్తే విషయం అటే తిరగబోతున్నదని అ చింది.

'పొద్దున బేబీ స్కూల్కి వెళ్తూ వా బాటిల్తో వెళ్ళడం చూసినట్లున్నాడు లింగయ్య. అంతే: గబగబా 'అమ్మాయ్. స్కూల్లో కావల్సి నీళ్ళు ఉంటాయిగదా. మళ్ళీ ఇక్కడ్ని ఎందుకు? నీళ్ళని ఇలా వృధా చెయ్య దమ్మా అని గంటసేపు లెక్చర్.'

'విని ఊరుకుంటే పోదూ....' టా మార్చాలని నా ప్రయత్నం.

'ఏమిటి పోయేది? చిన్నపిల్ల బాటిల్ తీసుకెళ్ళడానికి వీల్లేకపోతేఎందుకొచ్చిన కొంప. చూస్తూ చూస్తూ మూడొం పోయడం ఎందుకు? మధ్యాహ్నం మీ సులో పనిచేసే మాలతి వచ్చింది. అవీ మాట్లాడాక ఆమె మొహం కడుక్కోడ బాత్రూంలోకివెళ్ళింది. బాత్రూంలో ప వదిలిన శబ్దానికి గబగబా పైకి వచ్చేశా

'అమ్మాయ్ నీళ్ళు వృధాగా పోత ట్లున్నాయి చూడు' అన్నాడు. ఆయ రెండోపని లేకపోవడంతో ఏ వాట ఎవరు ఎప్పుడు స్నానం చేస్తారు. మొహ కడుగుతారు అన్నీ తెలుసు.

నాకు ఒళ్లు మండిపోయి 'వృధాగా ఏం పోవడంలేదు. ఎవరో తెలిసినవాళ్ళు వస్తే వాళ్ళు మొహం కడుక్కుంటున్నారు' అన్నా.

దాంతో అందర్నీ ఇంట్లోకి రానిస్తే ఎలాంటి నష్టాలు జరుగుతాయో చెప్పడం మొదలుపెట్టాడు. గంటసేపు అయినా వదలడు. ఇలా అయితే ఎలా చావడం? పంపు వదలడం అంటే ఖూనీచేసినంత అపరాధం అయిపోతే ఎలాగండీ?

నిన్నమొటుకు నిన్న. పొద్దునే బట్టలు ఉతికే ఓపికలేక రాత్రి ఉతుకుతుంటే మీ ముందే మేడమీదికి వచ్చేసి అర్ధరాత్రి గుడ్డలు ఉతికితే తమందరికీ నిద్రాభంగం అంటూ రెండు గంటలు లెక్చర్ ఇచ్చాడు చూశారుగా? వాడి అసలు ఏడుపు ఏంఅంటే రాత్రిగూడా నీళ్ళు వాడ్తున్నామని.'

రాధ మరీ రామలింగయ్య మాదిరిగా తయారయి పోతున్నదా అని భయం వేసింది. ఏదన్నా మాట్లాడటం మొదలు పెడితే అది అలా ఎంతసేపు సాగుతుందో తెలీదు.

రాధని అక్కడే వదిలేసి లోపలికి వెళ్ళి గుడ్డలు విప్పేసి లుంగీ కట్టుకుని టవల్ భుజంమీద వేసుకుని బాత్రూంలోకి వెళ్ళా. నిజానికి రోజులో బహుకొద్దిసమయం నేను ఇంట్లో ఉండటం. ఆ కాస్త సమయంలోనే ఎప్పుడుబాత్రూంలోకి వెళ్ళాలన్నా భయం. చెంబులో నీళ్ళు నేలమీద పడి చప్పుడు కానివ్వకుండా మెల్లగా పోసుకోడం. గట్టిగా రెండు బక్కెట్ల నీళ్ళు పోసుకుంటే కింద గదిలోవుండేరామలింగయ్యకి వినబడ్తుంది. తర్వాత బయటకి వెళ్ళేప్పుడు పట్టుకున్నా డంటే ఇంక వదలడు.

నాకే ఒక్కోసారి అసహ్యం వేస్తుంటుంది. నా అద్దె నేను ఇచ్చుకుంటూ నా స్వేచ్ఛని ఎందుకు అమ్ముకోడం అని నామీద నాకే కోపం.

భూమిమీద ఆడది అయినా ఏ వంకా లేకుండా దొరుకుతుందేమోగానీ అద్దె యిల్లు మాత్రం చస్తే దొరకదు. పన్నెండు అద్దె ఇళ్ళలో గడిపిన అనుభవం ఇది.

ఇప్పుడు ఉంటున్నదివక్కటిది.హాయిగా నాలుగు గదులు అందులో ఇంకోళ్ళతో సంబంధంలేని మేడమీద వాటా. ఈఇంట్లో నీళ్ళ సమస్య మినహా మరేంలేదు. నిజానికి అదీ సమస్యకాదు. ఎందుకంటే పంపు

ఎప్పుడూ వస్తుంది. ఆపైన బావి, దానికి మోటారు ఉన్నాయి. వాటర్ వర్క్స్‌లో వాటర్ టాంక్స్ సూపర్‌వైజర్‌గా పని చేసి రిటైరు అయిన రామలింగయ్య ఒక్క నీళ్ళ విషయంలో మినహా మిగిలిన అన్నింట్లో బంగారంలాంటి మనిషి. ఎదుటివాడు గొంతు ఎండి చచ్చిపోతున్నా గుక్కెడు నీళ్ళు పొయ్యడుగానీ మిగిలిన ఏ సాయం చెయ్యమన్నా చేస్తాడు.

మా ఇంట్లో మొత్తం నాలుగు వాటాలు. ఒక భాగంలో మెడికల్ కాలేజీ లెక్చరర్. మరో దాంట్లో ఆంధ్ర బ్యాంకి ఛీఫ్ అకౌంటెంటు. మరో ఆయన ఇంజనీరు. [illegible] అందరూ మంచి పొజిషన్‌లో వాళ్ళే. ఎవళ్ళు అద్దె అర్ధగంటయినా ఆలస్యం చెయ్యరు.

డాక్టర్ రమేష్ భార్య నిర్మల గూడా డాక్టర్. ఇద్దరూ డాక్టర్లు అవడంతో ఆరోగ్యం సానిటేషన్‌ల విషయంలో మరీ జాగ్రత్త ఎక్కువ. మా మూడు వాటాల్లో కలిపి ఎంత నీళ్ళు వాడ్తామో అంతకన్నా ఎక్కువ వాళ్ళు వాడ్తారు. అందుకు వాళ్ళు అదనంగా [illegible] రూపాయలు ఇచ్చినా రామలింగయ్య ప్రాణం మాత్రం గిలగిల్లాడి పోతుంటుంది. రమేష్ ఇల్లు ప్రతిరోజూ డెట్టాల్ వేసి తుడుస్తారేమో, ఆ వాసన వచ్చేంతసేపూ ఆయన అవస్థ ఇంతంతకాదు. అదంతా తన నీళ్ళవాసనగానే ఉంటుంది.

వాళ్ళింట్లో నీళ్ళ దుబారామీద మా ఇంట్లో, మా ఇంటి నీళ్ళ వాడకం మీద ఇంకొళ్ళతో చెప్పకపోతే ఆయనకి నిద్రపట్టదు. మేం గూడా దీనికి ఎంత అలవాటుపడ్డా అప్పుడప్పుడు కోపం వస్తుంటుంది.

మా ఇల్లుకాక మరో వాటా గూడా మేడ మీద ఉంది. అందువలన ఎవరు వచ్చి పోతున్నా ఆయనకి తెలిసిపోతుంది. ఇంటికి ఎప్పుడన్నా చుట్టాలొచ్చారంటే ఏ మాత్రం మోహమాట పడకుండా తిన్నగా పైకి వచ్చేసి అవతలివాళ్ళు ఉండగానే నాతో లేదా మా ఆవిడతో 'బాబూ! చుట్టాలు వచ్చారు గాబోలు, కాస్త పంపులు జాగ్రత్త. తిప్పి అలాగే వదిలేసి వెళ్తే నీళ్ళన్నీ వృథా అవుతాయి' అంటాడు.

ప్రపంచంలో మరి దేన్ని చెప్పడానికి అయినా ఇబ్బంది పడ్తాడేమోగానీ నీళ్ళదగ్గర పొరపాటున అయినా మొహమాట పడడు.

ఎప్పుడన్నా ఫ్రండ్స్‌తో వరండాలో సాయంత్రంపూట కూర్చునేవాడ్ని. ఇప్పుడు అదీ మానేశా. ఎందుకంటే రమేష్ ఇంట్లో పొద్దున్న నీళ్ళు ఎన్ని వాడారు, లెక్చరర్ సుందరం ఇంట్లో ఎన్నిసార్లు తలంట్లు పోసుకొంటారో పురాణంగా మొదలు పెడ్తాడు. మనం వినకపోయినా ఆయన మాత్రం చెప్పడం ఆపడు.

రాత్రి పదిన్నరఅయింది. అప్పుడే ఇళ్ళన్నీ సగం నిద్రలో ఉన్నాయి. నేను హెరాల్డ్ రాబిన్స్ నవల చదువుతూ పడుకున్నా.

రాధ ఏమిటో మహా ఉషారుగా వచ్చింది. ఈమధ్య నెలరోజులుగా ఆమె ఫేస్‌లో అంత ఉత్సాహం చూసి ఎరగను. మనిషిలో చిరాకు ఎక్కువ అయింది. ఇందుకు కొంత కారణం రామలింగయ్య, అతని భార్య అని తెలుసు.

రాధ అసలే మహా పెడసర మనిషి. ఇంటి దగ్గర అతిగారాబంగా పెరిగింది. ఆ తర్వాత కాలేజీలో ప్రేమించి నన్ను కొట్టేసింది. పెళ్ళి అయినప్పట్నుంచి మా అమ్మగూడా పట్టుమని


దీపావళి శుభాకాంక్షలతో...

పోస్ట్ బాక్సు నెం. 354 ఫోన్ నెం. 74059

## వసంత ఆటోమొబైల్స్

ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట

**విజయవాడ - 520 002**

అన్నిరకముల లారీలకు, కారులకు కావలసిన సామానులు హోల్‌సేల్‌గానూ, రిటైల్‌గానూ

సరసమైన రేట్లకు, నాణ్యతకు ప్రసిద్ధికెక్కిన దీర్ఘకాల సంస్థ

గవర్నమెంటు సంస్థలకు సప్లయిచేయు సంస్థ

పదిరోజులు మాతో ఉండలేదు. దాంతో రాధ అత్తగారు గొప్పఫ్రెండ్ అయిపోయిం. ఆలుమగలకి దూరం ఎక్కువయితే ప్రే పెరుగుతుందని అంటారుగానీ అత్తా కోడళ అది వర్తిస్తుందనిపిస్తుంది.

'ఆ ముసలినక్క రోగం కుదర్చడా మంచి మందు కనిపెట్టా' రాధ ఆమాట గానే నా ఉత్సాహం చప్పగా చల్లారిపోయిం

'రామలింగయ్య సంగతేకదా: ....' పు కంలోకి తలదూర్చి వెనక్కి తిరిగి మం మీద వాలా.

'లేకపోతే మీ వంగతేమిటి?'

'అర్ధరాత్రి మొగుడి పక్కలో గూడా వెధవ వంగతులే చెప్పాలా? వాడికి నీ పిచ్చివదితే నీకు వాడిపిచ్చి పట్టినట్లుంది.'

రాధ కోపంగా నా చేతిలో పుస్తకంల అవతల పారేసింది. నేను ఏం మాట్లా పోయేవరికి వాకు ఎంతకోపం వచ్చిం అర్థంచేసుకొంది.

'రోజూ ఇరవై నాలుగ్గంటలూ పాలిట పడి ఆ ముసలి వెధవలిద్దరూ అ డిస్తే మీకు బాగుంటిగదూ?'

'ఏమిటా వెధవవాగుడు? నిన్ను ఏడిపి నాకేం ఆనందం? కాకపోతే ఇప్పట్లో ఇల్లు మార్చలేను. అందుకే బాధపడ్తున్నా.'

"మీరేం మార్చఖర్లేదు. మనం ఈ ఇంట్లోనే ఉందాం."

నేను ఉలిక్కిపడ్డా? చాలాకాలం క్రితం చచ్చిపోయిన ఆత్మీయుడు అకస్మాత్తుగా బతికివచ్చినంత ఆశ్చర్యపడ్డా.

"కంగారుపడకు డియర్...." రాధ ఈ ఏకవచనం చనువు అప్పుడప్పుడు ఇలాంటి ఒంటరి సందర్భాల్లో తీసుకుంటుంది. అంతలో నా అహం దెబ్బతిన్నట్లు పీలవను.

"ఇందాక మీరు షికారు వెళ్ళాక బ్రహ్మాండం అయిన ఐడియా కనిపెట్టా. ఏంలేదు, పంపులో నీళ్లు వదిలేసి దానికి మందపాటి గుడ్డ చుట్టి గుడ్డ చివర అంచుని బక్కెనలోపడేశా. అంతేచుక్క నీళ్ళుపడ్తున్న చప్పుడు అవదు. అప్పుడు మనం ఎన్ని నీళ్ళు వదిలేసినా భగవంతుడికి గూడా తెలీదు. ఎలా ఉంది మన ఐడియా....."

రాధను అభినందించాలో కేకలెయ్యాలో తెలీలేదు.

"అయితే ఇప్పుడు పంపు వదిలేశావా?"

"ఆహా, శుభ్రంగా రాత్రి అంతా నీళ్లు కారిపోవడానికి కట్టుదిట్టం అయిన ఏర్పాట్లు చేశా."

నేనేం మాట్లాడలేదు.

"మధ్య మీకేదో బాధగా ఉన్నట్లుందే?" రాధ ఎత్తిపొడుపు నేను భరించలేదు. ఎందు కంటే అది ఏదోగా మహా క్రూరంగా ధ్వనిస్తుంది.

"రామలింగయ్య మనల్ని సతాయించడం నేను ఒప్పుకోను గానీ నువ్వు చేస్తున్నది మాత్రం పాపం రాధా."

"పాపంట పాపం! ఏమిటండీ పాపం? వాడి అద్దె వాడికి పారేసి మన నీళ్లు మనం వాడుకుంటుంటే, అలా వాగడం పుణ్యమా? చాతనయితే వాడ్ని నోరు మూయించి ఆ తర్వాత నాకు చెప్పండి. అంతేగానీ నీతులు చెప్పకండి. వాడికి వాడి పెళ్ళానికి బుద్ధి చెప్పకుండా నేను మాత్రం వదలను." రాధ మంచితనానికి ఎంతప్రాణం ఇస్తుందో ఇష్టంలేని విషయాలలో అంతగా తిరగ బడ్తుందని నాకు అనుభవంలో తెలుసు. అందుకే మరి ఇంకేం మాట్లాడలేదు.

రాధ ఐదునిమిషాలలో నిద్రపోయింది గానీ నాకు నిద్రపట్టలేదు. గంట అయాక


దీపావళి శుభాకాంక్షలతో

ఫోన్ ఆఫీస్ : 86234 రెసిడెన్స్ : 86422

మెట్రో మెటల్ వర్క్స్

అల్యూమినియం కాస్టిం - షీట్స్,
సర్కిల్స్ మరియు టిన్‌సిల్స్
మొదలైన వాటిని తయార చేయువారు

ఇండస్ట్రియల్ ఎ టేట్
విజయవాడ-5 0007

హాస్పిటల్ డైరీ & కెమికల్ ఎక్విప్‌మెంట్స్
ఎగ్రికల్చరల్ ఇంప్లిమెంట్స్, ఆటోమొబైల్ కాంపొనెంట్స్
& అల్యూమినియం వేర్ తయారీదార్లు


టెలెక్స్ నెం. C/o VJ 245 ఫోన్ : 86-234

కమ్మర్షియల్ ట్రేడర్స్

(ప్రొప్రయిటర్స్ : మెట్రో మెటల్ వర్క్స్)

S.S.I. రిజిస్టర్డ్ నెం. R/N/K/120/SSI/INDCOM/1968

Pc 3 & 4 ఇండస్ట్రియల్ ఎస్టేట్
విజయవాడ-520007




లేచి బాత్‌రూంకి వెళ్ళా. కొళాయి వది ఉంది. దాని చుట్టూ చిరిగిపోయిన టర్ టవల్ గట్టిగా కట్టేసి ఉంది. టవల్ అం నేలమీద చీర కుచ్చెళ్ళలా కుప్పగా ప వుంది. నీళ్ళు బ్రహ్మాండంగా కారిపోతు పీసమెత్తు చప్పుడులేదు. చాపకింద నీ అంటే ఇదే గాబోలు.

పంపు ఆపేసి టవల్‌తీసేసి వచ్చి ప కున్నా.

తెల్లారి నిద్రలేచేసరికి ఎనిమిది అయిం రాధ తీరునిచూస్తే ఆమెకి నేను చేసి అర్థం అయినట్లు తెలిసింది.

నాలుగు రోజులు అయింది.

పంపుకి టవల్ కట్టడం నాకళ్ళ పడినప డల్లా ఆపేస్తున్నా. కానీ మా ఇద్దరిమధ దానిగురించి ఎప్పుడూ ఘర్షణ జరగలేద ఈ నీళ్ళ వ్యవహారం చివరికి మా ఇద్ద మధ్యా మాటలు లేకుండా చేసింది. ఎ మొహం పెడమొహంగా తిరుగుతున్నా అందులో రాధకన్నా నాకే ఇబ్బంది ఎక్కు ఆడది ఎంత మాట్లాడగలదో అంత ముభావ గానూ వుండగలదు. మగాడు అలాకాదు.

వారం రోజులు తర్వాత ఒకనా సడన్‌గా గుర్తువచ్చింది. పంపుకి టవ కనబడటంలేదని. రాధ ఎందుకు ఆపేసినట్ల అంటే నన్ను కష్టపెట్టడం ఇష్టంలేకనా? లే మనస్సు మార్చుకుందా? ఏది ఏం అయి నీళ్ళు వృధా కావడంలేదని నాకు చా ఆనందం కలిగింది. నా ఆనందం రాధ ఎలా జెప్పాలో తెలీడంలేదు. అవకాశం దొరకనివ్వడంలేదు రాధ. ఎప్పుడన్నా జోక్‌గా నవ్వుతూ పలకరించబోయినా సీరియస్‌గా తను తల పక్కకి తిప్పుకు వెళ్ళి పోయేది.

ఎవరివో మాటలు వినబడి నిద్రకళ్ళు నులుపుకుంటూ తల ఎత్తి చూశా. రామారావు గొంతు వంటింట్లోనుంచి వినబడ్తున్నది! నా ఆనందానికి అంతులేదు. వాడూ నేనూ కలిసి చదువుకున్నాం. మా ఇద్దరిమధ్యా ప్రేమాయణం తంతు జరిపిన పురోహితుడు గూడా వాడే.

"వచ్చీరావడంతోనే వంటింట్లో కాపురం పెట్టావా?" అన్నా వంటింట్లోకి వెళ్ళి.

"మరి లేకపోతే నీతో కూర్చుంటావా? రాధా! ఇడ్లీలు బ్రహ్మాండంగా వున్నాయ్. వాడికి ఒక్కటిగూడా మిగల్చకుండా తినేస్తా" అని నన్ను వెక్కిరించాడు.

"ఆపనిచేసినా సంతోషిస్తా" అంది రాధ. అందులో నామీది రెండువారాల కోపం వుందని నాకు తెలుసు.

"రాస్కల్! నిజంగా తిన్నా తింటావ్ గానీ ఐదునిమిషాల్లో వస్తా నాకు కొంచెం మిగుల్చు" అని గబగబా బాత్‌రూంవైపు బయలుదేరా.

ఇద్దరం కాఫీ టిఫిన్ పూర్తిచేసి బయటకి వెళ్ళి ఇంటికి వచ్చేసరికి ఎనిమిది అయింది. రామారావు లాయర్‌తో పనివుండి వచ్చాడు. నేనూ శెలవుపెట్టి వాడితో పని అయేదాకా వున్నా.

దారిలో రామారావు ధోరణినిబట్టి అప్పుడే రాధ వాడికి మా గొడవ అంతా చెప్పినట్లు తెలిసింది.

"వాళ్ళు వెధవలని మనమూ వెధవపని చేస్తామా?" అన్నా కోపంగా.

"వాళ్ళకి బుద్ధిచెప్పడానికి మనమూ వెధవ పనులు చెయ్యాల్సిందే. లోకం అలా తయారయింది. దానికి నువ్వు ఒక్కడివీ ఏం చెయ్యగలవు? రాధ నీ పెళ్ళాం గాబట్టి నోరెత్తనివ్వకుండాచేశావ్. అదే బయట ఎవరో అయితే ఏంచేస్తావ్? నోరు మూసుకుంటావ్. అవునా?"

"............"

"ఎప్పుడన్నా ఒక సమస్యవస్తే మూలం ఎక్కడవుందో చూసి దాన్ని పరిష్కారం చెయ్యాలి. కానీ ఇలాంటి అన్యాయ అధర్మ పరిష్కారాలు కావు. రామలింగయ్య సణుగుడు మూయించే సమర్థత లేనప్పుడు ఇల్లు మార్చు. ఇల్లు మార్చే శక్తిలేకపోతే వాడి నోరు మూయించు. అంతేగానీ రాధని హింసించడంకాదు. నువ్వు చెయ్యాల్సింది" రామారావు మహా ఆవేశంగా వున్నాడు. రాధ విషయంలో వాడు ఇప్పుడేకాదు- వెనకటి రోజుల్లోగూడా అంతే. ఆమె మీద ఈగ వాలనివ్వడు. రాధని ప్రేమించే రోజుల్లో ఆమెపట్ల ఎంత ఎంకరేజ్ చేశాడో- పెళ్ళి అయేదాకా నన్ను హద్దులు దాటనివ్వకుండా అంత కంట్రోల్లో గూడా వాడే వుంచాడు.

ఆఖరికి నాదితప్పు అని వప్పుకునేదాకా వాడు వదల్లేదు. "ఇప్పుడు ఇంటికివెళ్ళి రాధకి అపాలజీ గూడా చెప్పుకోవాలా?" అన్నా గునుస్తూ.

"అంత వెధవపని నేనెప్పుడూ చెయ్యమనను. నువ్వుచెప్తే నాకు అభ్యంతరం లేదు."

ఇంటికి వచ్చేసరికి తొమ్మిది అయింది. ఆరాత్రే వాడు ఊరికి వెళ్ళిపోయాడు. వాడి రాకతో యిల్లు మళ్ళీ కళకళ్ళాడటం మొదలు పెట్టింది.

అతి జాగ్రత్తగా రామలింగయ్య విషయాలు మామధ్య రాకుండా మసులుతున్నాం. మరోవేపు వేరే యిల్లుకోసం తీవ్రంగా అన్వేషణ ఆరంభించాను.

ఎండాకాలం వచ్చేసింది. ఎండలు ముండి

పోతున్నాయి. డాక్టర్ ఫ్యామిలీ కొద్దె కె  ేకి వెళ్ళిపోయింది. లెక్చెరర్ సుందరం క  ుం బంతో శెలవులకి బెంగుళూరు వెళ  ాడు. మూడో వాటాలో వున్న సుబ్బా  వుకి నెల్లూరు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వచ  ాయి. కుటుంబాన్ని పుట్టింటికి పంపేసి  ఁ  ుున గూడా వెళ్ళిపోయే ఏర్పాట్లలో వున  ాడు. మిగిలింది మేం మాత్రమే.

లంకంత కొంపలో సందడి పూ  ర్తిగా తగ్గిపోయింది. రామలింగయ్య గొంతు  గూడా ఎక్కడా వినబడటంలేదు. పైగా జ్వ  ంతో రెండురోజులనుంచి మంచంమీద వు  ాడు. పెద్ద కోడలికి పురుడు రావడంవలన  ముున భార్య అనుకోకుండా రాజమండ్రీ  ు  ములు దేరాల్సివచ్చింది.

రోగంతో మొగుడ్ని వదిలి వె  ేదు. పురుడు పోసుకోవలసిన కోడలి  ద్గరికి వెళ్ళకుండా వుండలేదు. జయమ్మగా  నానా ఇరకాటంలో పడిపోయింది. మ  వాటా మధ్యగది కిటికీ తెరిస్తే రామలి  గయ్య మంచం స్పష్టంగా కనిపిస్తుంది.

మొదట్నించీ అద్దె వాటాల  ళ్ళతో సత్సంబంధాలులేని జయమ్మ జీ  తంలో మొదటిసారిగా చిత్రవధ అనుభ  ంచింది. ఆవిడ మా రాధతో మొగుడ్ని  నాలుగు రోజులు చూసుకోమని చెప్పడం చెవు లారా విన్నాను. ఈ విషయంలో రాధని ఆజ్ఞాపించలేదు. ఎంత భర్తని  అయినా భార్యని ఆజ్ఞాపించగూడని స  ర్భాలు చాలా వున్నాయని కాపరంలో  మంగా నేర్చుకున్నా.


ఆఖరికి ఎదురింటి రంగనాయకమ  కి వంద రూపాయలు యిచ్చి జయమ్మ రామ  ంగయ్య పరిచర్యల భారం వప్పగించి మూడు రోజుల్లో వస్తానని చెప్పి బయలుదే  ది.

ఇంతలో అనుకోకుండా మాఫీ  ఆఫీసర్ రావడం అయనతో మద్రాసు  ళ్ళాల్సిన పనిపడటం జరిగింది. రాధ మొద  ఒంట రిగా వుండటానికి గునిసినా తర  ఒప్పు కుంది.

మూడురోజుల్లో తిరిగిరావల్సి  నేను వారం రోజులుదాకా కాన్ఫరెన్స్  లన ఆగి పోవల్సివచ్చింది.

ఇంటికి తిరిగిరాగానే గుండె  ఘల్లుమనే వార్త—

రామలింగయ్య చచ్చిపోయా  ఁ  ఆయన



దీపావళి ప్రత్యేక సంచికకు కార్టూన్లు ఆలోచిస్తున్నారు మావారు!!

కొడుకులు కోడళ్ళు కూతుళ్ళు కర్మ చేయ డానికి దిగారు. నిన్నటిదాకా కళ్ళముందు ప్రతిక్షణం సణుగుతూ తిరిగిన మనిషి చచ్చి పోయాడని వినగానే నమ్మలేకపోయా. ఏ బంధుత్వం లేకపోయినా ఏదో అర్థంకాని బాధ.

రామలింగయ్య ఎలా చచ్చిపోయాడో తెలుసుకోవాలని రాధని అడిగా, కానీ ఆమెకీ అంతగా కారణం తెలిసినట్లు అనిపించలేదు.

అవేళ పదకొండు గంటలకి డాక్టర్ మందుయిచ్చి వెళ్ళాడు. సాయింత్రం ఆరు గంటలకి డాక్టర్ రమేష్ ఫ్యామిలీతో ఊరు నించి వచ్చాడు. సరిగ్గా అతను వచ్చేసరికి రామలింగయ్య ప్రాణం దాదాపు అస్తమిం చింది. ఆరోజే రంగనాయకమ్మ మ్యాట్నీకి వెళ్ళింది. ఆమె తిరిగి వచ్చేసరికి శవం కన బడింది.

పదమూడు రోజుల కర్మకాండ అయి పోయింది. వచ్చిన చుట్టాలంతా వెళ్ళి పోతున్నారు.

వరండాలో తీరిగ్గా కూర్చున్న నన్ను చూసి రమేష్ పైకివచ్చాడు. మాటల్లో ఆఖరికి వుండబట్టలేక అడిగేశాను.

"డాక్టర్! రామలింగయ్య యిలా హటాత్‌గా ఎందుకు చనిపోయాడంటారు?"

"ఆయనకి ప్రిస్‌క్రైబ్ చేసిన మాత్రలు వేసుకుంటే కాస్త దాహం ఎక్కువ వేస్తుంది. నా అనుమానం ఏం అంటే రెండు గంటల సేపు గొంతు ఎండిపోయి మంచినీళ్ళకోసం అరిచి అరిచి చచ్చిపోయాడని. గదిలో గూడా చూశా అవేళ. ఖాళీ చెంబువుంది. మంచం దిగేస్థితిలోనే లేడు. ఇంక కిందకి వెళ్ళి ఏం తాగగలడు?"

నా గుండె ఆగినంత పని అయింది.

"చూడండి రావ్, అదే ఆశ్చర్యం! ఇంట్లో పుష్కలంగా నీళ్ళువున్నా ఎప్పుడూ నీళ్ళూ నీళ్ళూ అని మన ప్రాణాలు తీసేవాడు. చివరికి గుక్కెడు నీళ్ళు గొంతులో పోసే వాళ్ళులేక పోయాడు. జీవితం ఎంత చిత్రం అయిందో చూశారా?"

డాక్టర్ యింకా ఏదో చెప్తున్నా విన బడటంలేదు. రామలింగయ్య నీళ్ళకోసం అరిచినప్పుడు రాధ వినే ఉంటుంది. కళ్ళారా ఆయన నరకయాతన గూడా చూసి వుంటుంది. అయినా వెళ్ళి నీళ్ళు యిచ్చి వుండదు.

....అందుకే రామలింగయ్య చచ్చిపోయి వుంటాడు.

ఈ నేరం ఎవరిది?

ఈ హత్య ఎవరుచేశారు? తనే చేసు కున్నాడా?

లేక....లేక....